క్లుప్తంగా

వృద్ధులకు అన్నసమారాధన

గుడివాడ టౌన్: ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్‌క్లబ్ సేవా కార్యక్రమాలలో భాగంగా ఆదివారం స్థానిక బేతవోలు శాంతి వృద్ధుల ఆశ్రమంలో అన్నసమారాధన నిర్వహించారు. క్లబ్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ జి.నాంచారయ్య వితరణతో ఈ సేవా కార్యక్రమం నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షుడు ఎం.శివరామకృష్ణ తెలిపారు. క్లబ్ కార్యదర్శి కె.రామారావు, కోశాధికారి కె.రామకృష్ణ, డిప్యూటీ గవర్నర్ అర్జా ప్రసాదు, జోన్ చైర్మన్ పి.సత్యనారాయణ, బొగ్గారపు తిరుపతయ్య పాల్గొన్నారు.

- ప్రపంచ క్షయ దినోత్సవాన్ని పురస్కరించుకుని క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలోని క్షయ విభాగం వైద్యులను, వైద్య సిబ్బందిని సత్కరించారు.

కనులపండువగా లక్ష్మీనృసింహుడి కల్యాణోత్సవం



ముదినేపల్లి రూరల్: మండలంలోని సింగరాయపాలెం శ్రీలక్ష్మీనృశింహస్వామి వార్షిక కల్యాణోత్సవాల్లో భాగంగా స్వామివారి కల్యాణం శనివారం రాత్రి కనులపండువగా జరిగింది. స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను వేదికపై అందంగా అలంకరించి అర్చకులు ఆసూరీ రంగనాథాచార్యులు, లక్ష్మీనృసింహాచార్యులు ఆధ్వర్యంలో వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు నడుమ కల్యాణతంతు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈఓ శింగనపల్లి శ్రీనివాసరావు, చైర్మన్ మీగడ నెలబాలుడు, పాలకవర్గ సభ్యులు పర్యవేక్షణ చేశారు. అదేవిధంగా ఇదే గ్రామంలోని అమృతేశ్వరస్వామి కల్యాణోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి రథోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ చైర్మన్ కంతేటి వరలక్ష్మి, పాలకవర్గసభ్యులు పర్యవేక్షణ చేశారు.

అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి



కలిదిండి: పెద్ద గంగాదేవి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) ఆకాంక్షించారు. గంగాదేవి అమ్మవారి సంబర మహోత్సవం సాన రుద్రవరం గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డీఎన్నార్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ముగిసిన వార్షిక బ్రహ్మోత్సవాలు



పమిడిముక్కల: మంటాడలో నాలుగు రోజులుగా జరుగుతున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ముగిశాయి. ఆలయంలో ఉదయం పూర్ణాహుతి, వసంతోత్సవం, చక్రవారి, అవబృధస్నానోత్సవం, తీర్థప్రసాదగోష్ఠి నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్న సంతర్పణ చేశారు. సాయంత్రం పుష్పయాగం, ధ్వజారోహణ, ద్వాదశ ప్రదక్షిణలు, శ్రీవారి పవళింపు సేవ జరిపారు. ఆలయ ఈఓ మాధవీలత, సిబ్బంది సాయిబాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

క్షయ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ




పమిడిముక్కల: కపలేశ్వరపురం గ్రామంలో స్థానిక పీహెచ్‌సీ సిబ్బంది ఆదివారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యులు బాలాజీ క్షయ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

గరుడ వాహనంపై ఊరేగింపు

మచిలీపట్నంటౌన్: నగరంలోని గొడుగుపేట శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారు గరుడ వాహనంపై ఊరేగారు. ఉదయం ఆలయంలో నిత్య ఔపాసన, బలిహరణ, విశేష అర్చనలు, హోమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రీ వాసుదేవ మహిళా కోలాట భజన మండలి నిర్వహించిన కోలాట ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. ఆలయ కార్యనిర్వహణాధికారి కేవీ గోపాలరావు, ఆలయ కమిటీ సభ్యులు నూకల ప్రసాద్ పర్యవేక్షించారు.

వైఎస్సార్ సీపీకే ప్రజల మద్దతు

ఎమ్మెల్యే డీఎన్నార్



గుడ్ మార్నింగ్ కైకలూరులో ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంగా ప్రకటిస్తున్న వరాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, వైఎస్సార్ సీపీకే మద్దతుగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ప్రారంభించిన గుడ్ మార్నింగ్ కై కలూరు కార్యక్రమం ఆదివారానికి 22వ రోజుకు చేరింది. స్థానిక 16, 17 వార్డులలో ఎమ్మెల్యే పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను మరోసారి గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు ఇంగ్లిష్ మీడియంలో చదువుతున్నారంటే అందుకు కారణం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలేనన్నారు. రానున్న ఎన్నికల్లో తనతో పాటు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ హమీద్, షేక్ రఫీ, నాయకులు గడ్డం శ్యామలరావు, మూడెళ్ల గౌరీ నాయుడు, జయమంగళ కాసులు, సాన శ్రీనివాసరావు, మహ్మద్ గాలిబ్ బాబు, ఉండ్ర మట్ల ఏసు, పంజా నాగు, సమయం ఆంజనేయులు, కన్నా రమేష్, దండే రవిప్రకాష్, బిరుదుగడ్డ లాజర్, సామిరెడ్డి నారాయణ, పెంటా అనిల్, పోలవరపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పేదల నాయకుడు సీఎం జగన్

కలిదిండి: పేదల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాకుండా, నేరుగా లబ్ధిదారుల ఖాతాకు నిధులు జమ చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి మాత్రమేనని ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పెద్ద కోడలు దూలం శ్రీ అనుపమ అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారం భాగంగా చినతాడినాడ గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారాన్ని ఆదివారం నిర్వహించారు. ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, కైకలూరు అసెంబ్లీ అభ్యర్థిగా దూలం నాగేశ్వరరావును గెలిపించాలని కోరారు.

వైఎస్సార్ సీపీని గెలిపించండి

కైకలూరు: వైఎస్సార్ సీపీని నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) సతీమణి వీరాకుమారి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాచపట్నంలో ఇంటింటికీ తిరుగుతూ ఓట్లను ఆదివారం అభ్యర్థించారు. ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్ అల్లూరి మంగారావు, ఎంపీటీసీ ఈదా కృష్ణవేణి పాల్గొన్నారు.



చినతాడినాడ గ్రామంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న దూలం శ్రీఅనుపమ

పౌర్ణమి ధ్యానం స్థిరత్వాన్ని ఇస్తుంది



మాట్లాడుతున్న రత్నమాలతి

గుడివాడ టౌన్: చైతన్య మహాప్రభు ఆవిర్భవించిన వేళ పౌర్ణమి నాడు ధ్యానం చేయడంతో ఆ తరంగాలు మనిషి మనో స్థితిని స్థిరపరుస్తాయని గుంటూరుకు చెందిన స్వాధ్యాయ సేవామిషన్ ఫౌండర్ రత్నమాలతి అన్నారు. ఆదివారం స్థానిక రమణ మహర్షి పిరమిడ్ ధ్యాన కేంద్రంలో మానవశక్తిని దైవ శక్తిగా మార్చడానికి 12 సూత్రాలు అనే అంశంపై ధ్యాన ప్రియులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ పౌర్ణమిరోజు రాత్రి పౌర్ణమి తరంగాల స్థితికి అనుకూలంగా జీవితంలో స్థిరత్వం వస్తుందన్నారు. అందుకే కౌర పౌర్ణమికి గ్రంథాల్లో ప్రత్యేకత సంతరించుకుంది అని తెలిపారు. పౌర్ణమి రాత్రి మనోధైర్యంతో ఎంత ఎక్కువసేపు ధ్యానం చేయగలిగితే అన్ని రుగ్మతలు తొలగిపోతాయన్నారు. కార్యక్రమంలో పిరమిడ్ ధ్యాన కేంద్ర ప్రతినిధి రాజకుమారి పాల్గొన్నారు.

వైద్య సేవలకు వితరణ



గుడివాడ టౌన్: స్థానిక మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటూ వైద్య సేవల అవసరతలు ఉన్న కటికల మేరమ్మ, అబ్దుల్ ఆశాలకు రూ. 25 వేలు వితరణగా అందజేశారు. క్లబ్ సభ్యులు, వారి బంధుమిత్రుల సహకారాలతో అనునిత్యం ఈ విధమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని క్లబ్ అధ్యక్షురాలు దండమూడి జయలక్ష్మి తెలిపారు. సేవా కార్యక్రమాలలో భాగంగా ప్రముఖ రంగస్థల నటుడు నరహరశెట్టి సోమశేఖర ప్రసాదు, కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం చైర్మన్ జవ్వాజి గంగరాజును సత్కరించామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పీవీ. శేషగిరిరావు, సెక్రటరీ దోనేపూడి సరస్వతి, కోశాధికారి అన్నపరెడ్డి గోపీరెడ్డి, సభ్యుడు దండమూడి సీతారామస్వామి పాల్గొన్నారు.

ఘనంగా గంగానమ్మతల్లి నెల సంబరాలు



పామర్రులో పాల పొంగళ్లను వండుతున్న ఆలయ నిర్వాహకులు



పూజలందుకున్న అంకమ్మతల్లి

పామర్రు: గంగానమ్మతల్లి జాతర జరిగి నెల రోజులు కావడంతో ఆదివారం నెల సంబరాలను గ్రామంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆలయంలోని అమ్మవారికి 108 బిందెలతో జలాభిషేకాలను చేసి అనంతరం పసుపుకుంకాలతో నూతన వస్త్రాలతో అమ్మవారిని అలంకరించారు. తదుపరి అమ్మవారికి విశేషంగా పూజాదికాలను జరిపించారు. ఆలయ ప్రాంగణంలో పాల పొంగళ్లను వండి అమ్మవారికి నివేదనలుగా సమర్పించారు. గ్రామస్తులు ఊరేగింపులుగా వచ్చి అమ్మవారికి మొక్కులను తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బొమ్మారెడ్డి వెంకటరామిరెడ్డి, కమిటీ సభ్యులు నందిపాటి బాలసుబ్రమణ్యేశ్వరరెడ్డి, డి.బాలవెంకటేశ్వరెడ్డి, బి.రాజేష్‌రెడ్డి, గుజవర్తి చంద్రశేఖర్‌రెడ్డి, ఎం.అంజిరెడ్డి, భీమవరపు శ్రీనివాసరెడ్డి, సరిపల్లి రాజశేఖర్‌రెడ్డి, మున్నంగి వెంకటరెడ్డి, దేవిరెడ్డి బాల వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

తోట్లవల్లూరులో

తోట్లవల్లూరు: గరికపర్రులో వీరంకి వారి అంకమ్మతల్లి సంబరాలు ఘనంగా జరిగాయి. రెండో రోజైన ఆదివారం అమ్మవారికి ప్రత్యేకపూజలు, మొక్కుల చెల్లింపుతో సంబరాలు కోలాహలంగా ముగిశాయి. తెలుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాలలో నివసించే వీరంకి వంశీకులు, ఆడపడుచులు అధికసంఖ్యలో అంకమ్మతల్లిని దర్శించుకుని పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భారీ అన్నసమారాధన జరిగింది. కార్యక్రమాలను ఆలయ కమిటీ చైర్మన్ వీరంకి వెంకటేష్‌గౌడ్, సభ్యులు పర్యవేక్షించారు.

ముగిసిన మహంకాళమ్మ జాతర



గూడూరు: ముక్కొలులో మహంకాళమ్మ జాతర ఆదివారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక ప్రభ వాహనాలతో ఊరేగింపు నిర్వహించారు. జాతరను పురస్కరించుకుని గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. అమ్మవారికి మొక్కుబడులు సమర్పించిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా గూడూరు ఎస్ఐ ఐ వీర్రాజు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ చైర్మన్ సమ్మెట వేణుగోపాల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

జాతరలో ఎమ్మెల్యే డీఎన్నార్, ఎంపీ అభ్యర్థి కారుమూరి



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, ఎంపీ అభ్యర్థి సునీల్‌కుమార్ యాదవ్

కలిదిండి: గంగానమ్మ ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్ అన్నారు. సానరుద్రవరం యాదవపాలెంలో శ్రీ పెద్ద గంగాదేవి అమ్మవారి జాతరలో ఆదివారం నాయకులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని రమేష్, వైస్ ఎంపీపీ కట్టా నాగలక్ష్మి, ఏఎంసీ చైర్మన్లు కొల్లాటి సత్యనారాయణ, చేబోయిన వీరరాజు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు

హనుమాన్‌జంక్షన్‌రూరల్: బాపులపాడు మండలం కోడూరుపాడులో అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామంలోని కోదండరామ స్వామి దేవస్థానం ప్రాంగణంలో వైస్ ఎంపీపీ చందు రమాదేవి, చందు శ్రీనివాసరావు గురుస్వామి దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించారు.

లక్ష్మీనృసింహుడికి చందనోత్సవం

కైకలూరు: వరహాపట్నం శ్రీ భూ సమేత శ్రీలక్ష్మీ నృసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం స్వామికి చందనోత్సవం ఘనంగా జరిగింది. స్వామివారి చందన రూపాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అనంతరం నృసింహయాగం చేశారు. సాయంత్రం రథోత్సవం జరిగింది. పూజా కార్యక్రమాలను వంశపారంపర్య ధర్మకర్తలు కామినేని పట్టాభిరామయ్య చేశారు. ఆలయ ఈఓ వీఎన్‌కే శేఖర్ మాట్లాడుతూ సోమవారం స్వామిని శేష, గజ వావాహానలపై ఊరేగిస్తామని తెలిపారు.



వరహాపట్నం లక్ష్మీనృసింహస్వామి

టీబీ రహిత సమాజమే ధ్యేయం

చల్లపల్లి: టీబీ రహిత సమాజమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తోందని స్థానిక కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ సుమ చౌదరి తెలిపారు. ఆదివారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా సీహెచ్‌సీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం, ప్రతిజ్ఞ నిర్వహించారు. ధూమపానం వీడితేనే క్షయ వ్యాధిగ్రస్తులకు ఉపశమనం లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వం గుర్తించిన క్షయ వ్యాధిగ్రస్తులకు పోష్టికాహారం కోసం నెలకు రూ.500లు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది

ఆలయంలో భక్తుల రద్దీ



మోపిదేవి: స్థానిక శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి ఆలయం భక్తులతో కోలాహలంగా మారింది. ఆదివారం కావడంతో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కళకళలాడింది. నాగపుట్ట, నాగమల్లి వృక్షం, పొంగళశాల వద్ద భక్తుల రద్దీ ఏర్పడింది. ఆలయ ఏసీ ఎన్ఎస్ చక్రధరరావు ఆధ్వర్యంలో సూపరింటెండెంట్ బొప్పన సత్యనారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అభివృద్ధి చేసిన నాయకులకు అండగా నిలుద్దాం

ఎమ్మెల్సీ జయమంగళ

కైకలూరు/కలిదిండి: నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టిన నాయకులకు అండగా నిలుద్దామని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. మట్టగుంట గ్రామంలో మాజీ సర్పంచ్ బొమ్మిడి మర్రాజు ఆధ్వర్యంలో నాయకుల ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ గ్రామంలో చిన్న సమస్యలు ఉత్పన్నం అయినప్పటికీ అందరూ కలసికట్టుగా రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేగా దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎంపీగా కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డీఎన్నార్ కుమారుడు వినయ్, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, నాయకులు కొల్లాటి కొత్తరాజు, నాగరాజు పాల్గొన్నారు.



ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ

గంగానమ్మకు పూజలు

సానరుద్రవరం గ్రామంలో పెద్ద గంగాదేవి అమ్మవారి అన్నసమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సయ్యపురాజు గుర్రాజు, నున్న అనిల్, నేలపాల భోగేశ్వరరావు, నున్న నాగరాజు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి సీఎం జగన్

ముదినేపల్లి రూరల్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదల పాలిట పెన్నిధిలాంటి వారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కోడలు దూలం స్వాతి, ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ పేర్కొన్నారు. మండలంలోని కొరగుంటపాలెంలో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా వైఎస్సార్ సీపీ తరఫున ఆదివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నవరత్నాల పేరుతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదల ఆర్థిక అభ్యున్నతికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా అమలు కావాలంటే రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించుకోవాలన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), కారుమూరి సునీల్ కుమార్‌యాదవ్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్న తిరిగి ముఖ్యమంత్రి కావడానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, సర్పంచ్ పేరం రామకృష్ణ, సొసైటీ అధ్యక్షుడు అచ్యుత రాంబాబు, పార్టీ నేతలు మోట్రు ఏసుబాబు, గంటా కోటేశ్వరరావు, కోమటి విష్ణువర్ధన్, బొర్రా శేషుబాబు, పేర్ని పృథ్వీ పాల్గొన్నారు.



కొరగుంటపాలెంలో ప్రచారం చేస్తున్న దూలం స్వాతి

ఘనంగా మట్టల ఆదివారపు ఆరాధనలు



గుడివాడలో మట్టలతో ఊరేగుతున్న క్రైస్తవులు



పెదమద్దాలిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న పాస్టర్

గుడివాడ టౌన్: మట్టలాదివారం ఆరాధనలు ఆదివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. క్రైస్తవులు పూలతో అలంకరించిన మట్టలను చేతబూని పురవీధులలో ఊరేగారు. ఏసుక్రీస్తు శిలువ మరణానికి ముందు ఆదివారం ప్రపంచ క్రైస్తవులకు అత్యంత పవిత్ర కేంద్రమైన యెరూషలేము దేవాలయానికి వెళ్లి ఆలయ ప్రక్షాళన గావిస్తారు. పట్టణంలోని అన్ని దేవాలయాల్లో ఈ ఆరాధనలు జరిపారు.

పెదమద్దాలిలో..

పెదమద్దాలి(పామర్రు): ప్రజల పాపాలను తీర్చుట కోసం ఏసు క్రీస్తు శిలువను ఎక్కారని సెయింట్ పాల్ చర్చి పాస్టర్ సమ్మంగి కృష్ణ పాల్ అన్నారు. పామర్రు మండలం పెదమద్దాలి గ్రామంలోని సెయింట్ పాల్ చర్చిలో మట్టల ఆదివారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలను చేశారు. అనంతరం మట్టలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు సమ్మంగి సత్యరూతు, కాకే ప్రసాద్, దోమతోటి గ్రేసమ్మ, పట్టెం నాంచారయ్య, కంభం శేఖర్, కాకొల్లు రాజ్యలక్ష్మీ, సోలే కృషమ్మ, కంచర్ల షారోన్ పాల్గొన్నారు.

పమిడిముక్కలలో..

పమిడిముక్కల: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం మట్టల ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈత మట్టలతో ఊరేగింపు నిర్వహించారు. మేడూరులో పాస్టర్ రాజారత్నం, వీరంకిలాకు పాస్టర్ చౌటుపల్లి వినోదరావు ఆధ్వర్యంలో కపిలేశ్వరపురం, మంటాడ చర్చిల్లో మట్టల ఆదివారం నిర్వహించారు.

విశ్వనాద్రిపాలెంలో విగ్రహ ప్రతిష్ట

ముదినేపల్లి రూరల్: మండలంలోని పెదగొన్నూరు శివారు విశ్వనాద్రిపాలెంలో రామాలయం నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. నూతనంగా నిర్మించిన ఈ ఆలయంలో శ్రీరామలక్ష్మణసమేత ఆంజనేయస్వామి విగ్రహాలను ప్రతిష్ఠించారు. స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సీతారాముల కల్యాణం కనులపండువగా జరిగింది. కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు తాడంకి రాజేష్, బత్తిన కిషోర్, వీరంకి శ్రీనివాసరావు, చక్రపాణి, కార్తీక్, పరసా ఆంజనేయులు, ఏసు, బొమ్మనబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

స్వామివార్లకు ధాన్యాభిషేకం

టేకుపల్లి(మోపిదేవి): శ్రీ కాంచి కామకోటి పీఠస్థ శ్రీ బాలా పార్వతీ సమేత శ్రీ రామేవ్వరస్వామివారి దేవస్థానంలో స్వామివార్ల ఉత్సవ మూర్తులకు నవధాన్యాలతో ధాన్యాభిషేకం నిర్వహించారు. టేకుపల్లి గ్రామంలోని శ్రీ రామేశ్వరస్వామివారికి ప్రకృతి వైపరీత్యాలు జరుగకండా మంచి పంటలు పండాలని, గిట్టు బాటు ధరలు కల్పించాలని రైతులు అందించిన ధాన్యంతో ఆదివారం ధాన్యాభిషేకం చేశారు. పలు గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



స్వామివార్లకు ధాన్యాభిషేకం చేస్తున్న భక్తులు